# మంచి కథ

**శ్రీ సుభా**

సుగుణమ్మగారు పోయి అప్పటి నెల అయ్యిందేమో, అంతే. "పసుపు కుంకుమలతో పోయింది – అదృష్టవంతురా" లన్నారంతా. ఆడది పసుపు కుంకుమలతో పోవడం అదృష్టమో, దురదృష్టమో గట్టిగా చెప్పడానికి యివీ అని కొన్ని నిర్దిష్టమైన కారణాలు కనిపించవు. భర్త అనేవాడు, పోతే గణించే చెయ్యి కరువయి, వేరే ఆధరువు లేక పిల్లా జల్లలతో వీధిన పడ్డ తప్ప మరోదారి లేదు ఆడదానికి. ఆడది పోయి మగవాడు మిగిలితే – అంతగా అవస్థపడ్డ వాళ్లూ, ఆందోళన వెళ్లడించేవాళ్లూ తారసంగా కనిపించరు. ఏనుగు చచ్చినా బ్రతికినా వెయ్యి వరహాలన్నట్టు "మగవాడు ముండమోసినా" మహారాజే నేమో మరి. ఈ విషయంలో ఎవరి అభిప్రాయా లెలా వున్నా నా ఉద్దేశం మాత్రం అత్తయ్య ముందు చెప్పేశాను.

"మగవాడన్నవాడు నాలుగురాళ్ళు వెనకేసి కన్ను మూస్తే ఆడది నెగ్గుకు రావొచ్చు సంసారాన్ని. లేకపోతే చదువుకున్నదయితే యేకో తన పొట్ట తను పోసుకోవచ్చు కానీ భవిష్యత్‌ని చూసి పంటిబిగ్గి కన్నీళ్ళు కుమలక్కర్లేదు."

"వెధవ కబుర్లు. నువ్వేం ఆడదానివా? వాళ్ళ వుద్దేశా లెలా వుంటాయో నీకెలా తెలుసు, గొప్ప" అంది.

"అంటే మగవాడి ముందు ఆడది ఎప్పుడూ తీసికట్టని పరోక్షంగా వొప్పుకోవడమే అవుతుంది" అనాలనుకున్నా. కానీ అత్తయ్య వోట్లో అగ్ని పర్వతాలు నిద్రపోతున్నాయని నాకు తెలుసు.... అవి విజృంభించాయంటే.... అందుకే వూరుకున్నాను.

నేమకింమనకుండా వూరుకు నెల అవుతుందేమో – అప్పటికి. తిరిగి అత్తయ్యే వస్తి రంగంలోకి దింపింది. కాంతనే తెలుపుపెట్టి రమ్మనమని వ్రాసింది. వెళ్ళక తప్పింది కాదు.

"ఆ సుగుణమ్మ మొగుడు జగన్నాథానికి మన కాంతా నిన్వ్వాలని వుంది" అంది.

కాంతం యెవరని నేను ప్రశ్నించను. కాంతం నాకు బాగా తెలుసు. అత్తయ్య వ్వయాప చెల్లెలి కూతురు. భూమ్మీదపడి దురదృష్టం అంతా జుర్రుకుంటూ పెరిగింది. చాకిరీచేస్తూ యెదిగింది. అత్తయ్య వెనక – ఆవిణ్ణి చెడ్డది యెవరైనా అనుకుంటే అందుకు కారణం కాంతమే. కాంతాన్ని పెంచకుండా, పోషించకుండా వుంటే ఆవిడకి చెడ్డపేరు వచ్చేది కాదు.... ప్రతిరోజూ పోయిన చెల్లెల్ని శాపనార్థాలు పెడుతూ, కాంతాన్ని చీకిలోకి గెంటినంత పనిచేస్తూనే విధిలేక సాకింది.

మనలోవుండే చెడ్డైనా మంచైనా బయటపడేది – మనచుట్టూ మసిలే మనుష్యులవల్లే, అదీ అప్పులవల్లే జరుగుతుంది. కాంతం పుట్టకపోయినా, పుట్టినా అత్తయ్య పెట్టి పోషించడం జరక్కపోయినా బావుండి పోయేది. నేనూ, మీరూ చుట్టూతా ప్రపంచం అత్తయ్యని వేనోళ్ళ పొగిడి పారేసి వుండే వాళ్ళం. అత్తయ్య మాటతీరు చూస్తే – యేదోవిధంగా కాంతాన్ని వదుల్చుకుని కొంత హైరానా నుంచి దూరం కావాలనే ఆత్రుత కనిపిస్తుంది. ఇక కాంతం పరంగా ఆలోచిస్తే, ఆ అమ్మాయికి ఇరవైయేళ్ళు నిండలేదు. చుట్టూవున్న దుఃఖాలన్నీ చూసేసి, విచారాలన్నీ భరించేసి మిగతా ప్రపంచంలో యివి తప్ప మరే సుఖాలూ వుంటాయని గానీ, వున్నా అవి తనకు దక్కుతాయని గానీ, దక్కాలని గానీ ఆశపడ్డంకూడా తెలియని నిర్భాగ్యురాలు. రెట్టింపు వయసున్న మొగాణ్ణి పెళ్ళి చేసుకుందుకు వ్యతిరేకించే ధైర్యంకూడా కరువయి అత్తయ్య హుంకరింపులకు దడిసి తలొగ్గి వుంటుంది. అత్తయ్య వుద్దేశం నెరవేరితే యిటు అత్తయ్య కెక్కువ లాభమో, కాంతానికే లాభమో తేల్చుకోలేక పోయాను – జీవితంలోనూ, అటు గణితశాస్త్రంలోనూ, లాభనష్టాల లెఖ్ఖలు కట్టడం తెలియని నేను.

"ఒరే నీకు వేరే ఎవరున్నారు. నువ్వే వెళ్ళి మాట్లాడిరా. ఏదో విధంగా ఆతనికి పెళ్ళి అయిందనిపిస్తేచాలు. లేకపోతే అందరూ నాకు పేరే పెడుతారు.... నాకు తెలుసులే – దానికే దిక్కులేదు. నేనున్నానుగా మరి చెట్టులా –"....

అత్తయ్యతో సరే అన్నా – నాకెందుకో భయంగానే వుంది జగన్నాధంగారిని మూడో మనిషి ద్వారా కదిలించడం పెద్ద పనేంకాదు..


అటో యిటో తేలిపోతుంది కానీ – నేను జగన్నాధంగారి కుటుంబాన్ని బాగా యెరిగుండడం మూలంగా, నేను వాళ్ళ సాగరంలో పోసూ, పాపాయితోనూ చదువుకున్న మూలంగా, యే పరిచయాన్ని ఆసుకుని, యే స్నేహాన్ని గురి చూసుకుంటూ, యీ కార్యం చక్కదిద్దాలో అర్థంకాలేదు.... ఇప్పుడు సాగరం కాలేజీ లెక్చరర్‌గా వుంటున్నారు. ఇద్దరి పిల్లల తండ్రి. పాపాయి పెళ్ళయి యేడాదయింది.... జగన్నాధంగారు రిటైరై రెండు చేతులా గణించి, గవర్నమెంటు 'ఎక్స్‌టెన్షన్' యిస్తానన్నావిసిగిపోయినంత వుళ్ళో విశ్రాంతి తీసుకుంటున్నారు. సలక్షణంగా జంట రూళ్ళను సాగి పోతున్న ఆ సంసారంలో సుగుణమ్మగారి చావు కొంత అలజడిని మాత్రమేకాదు, తిరిగి కొత్త బాటలూ, కొత్త పుంతలూ సృష్టించబోతోంది.

నేను జగన్నాధంగారింటికి వెళ్ళేసరికి – ఆవేళ సుగుణమ్మగారి మాసికం అనుకుంటాను. ఇల్లంతా హడావిడిగా వుంది. బ్రాహ్మలు భోజనాలు చేస్తున్నారు. జగన్నాధంగారు పంచె కట్టుకుని హాల్లో కూర్చున్నారు. నన్ను చూసి ఆయన కదిలారు. ఆ కదలికలో నన్ను గుర్తుపట్టిన ఆనవాళ్ళున్నాయి. ఇంకా లోతుగా భార్య తాలూకు గుర్తులు మెదులుతున్నాయి....

"ఇలా జరుగుతుం దనుకో లేదండీ" అన్నాను మామూలు మాటలు అయినతర్వాత.

"జరుగుతుందని తెలిస్తే మాత్రం మనం ఆపగలమా అవి"

అటు సాగరం, పాపాయి వచ్చారు. నేనంత హఠాత్తుగా కన్పించడం వాళ్ళకంత విచారంలోనూ కొంత ఓదార్పే యిచ్చిందను కుంటాను. తల్లి గుర్తులూ ఆవిడ మాటలూ చెప్పుకొచ్చారు. ఆ పూట నే నక్కడే భోజనం చెయ్యాల్సి వచ్చింది. సుగుణమ్మగారి తల్లి అనుకుంటాను, యేడుస్తూనే, వడ్డన చేసింది. భోజనాలయిన తర్వాత సాగరం గదిలో కూర్చున్నాం.



"ఏమిటోరా అమ్మ పోవడం. ఇంత పెద్దవాళ్ళం అయినా అమ్మ లేని లోటు భరించలేకుండా వున్నాం."

నిజానికి ఆ మాట అత్తయ్య ఒప్పుకోదు. వెంటనే సామెత చెబుతుంది. "తల్లి పోతే పినతల్లి వస్తుందిగానీ, తోడబుట్టింది పోయినా, తండ్రి పోయినా రావు"

"ఇంకా వుంటావా ?"

"ఏం చెప్పమంటావురా ! ఇప్పుడు నాన్నగారు వొక్కరూ అయిపోయారు. ఇయనీ వూరు విడిచి రానంటున్నారు. అమ్మో "మనతో వచ్చివుండమని" అడగమంటోంది. పాపాయేమో తనతో గారికినారమ్మంటోంది. చూస్తే యింకా సుజాత ఫెళ్ళి దాటి ఇవి వున్నాయి ...."

"అవును, యేం తప్పుతాయి కనక"

"ఆయనక్కడ చేసిపెట్టేవాళ్ళెవరు ? ఆయ విది ఆలోచించుకోవడంలేదు."

"వొక్క కడుపు నిండడం పెద్ద విషయం కాదులే" అన్నాను.

"అదే మేం అంటున్నదీనూ...."

ఇంతలో లోపల సుజాతా, పాపాయీ యేదో మాట్లాడుకుంటున్నారు అస్పష్టంగా. మధ్యలో మరో స్త్రీ కంఠం. అది సాగరం భార్యది. నచ్చచెపుతూ ముసలావిడ యేదో అంటోంది. నన్నొదిలి సాగరం వెళ్ళి ఏదో సర్ది చెపుతున్నాడు. వాడు తిరిగి రావడానికి ఐదు నిమిషాలు పట్టింది. అంతసేపు నేనక్కడ ముళ్ళమీద వున్నట్టయిపోయాను వాడు అన్నాడు- వస్తూనే.

"రా రా - అలా వూళ్ళోకి వెడదాం ...."

ఇద్దరం చిన్న బజారు పట్టాం.

"ఏమనుకోకురా. విన్నావుగా రభస, ఈ పరిస్థితిలో నీ సలహా యేమిటి ?"

నేనేం చెప్పను ? మీ కన్నతల్లి నగలు పంచుకోవడానికి, ఆవిడ పేరవున్న ఇల్లూ, ఆస్తీ ముక్కచెక్కలు చేసుకుని అనుభవించడానికి మీకు హక్కు లేదంటా ?? యేం అనాలి !!!

మనిషి చనిపోయిన వెంటనే సంక్రమించి, ఆ చావునికూడా మర్చిపోయేటట్టు చేసి - కన్నీళ్ళు కప్పిపెట్టి మనిషిని మరీ నికృష్టానికి దిగజార్చే డబ్బు విలువ చాలా గొప్పదే కాదు, భయంకరమైంది కూడా అని చెప్పనా ?? నేను వెళ్ళిన విషయం యేటూ తేల్చుకోకుండానే వెనక్కి తిరిగొచ్చాను. అదే.

* * *

అత్తయ్య యేమంటుందోనని భయపడి- "జగన్నాథంగారు మౌనంగా వుండిపోయారనీ, తరువాత కదపొచ్చనీ" అబద్ధమాడి విశాఖపట్టణం వెళ్ళిపోయాను. కానీ అత్తయ్యలాంటి మనిషి అందు అబద్ధమాడ్డం యెంత నష్టమో పదిరోజులకు గానీ నాకు తెలియలేదు. నేను చెప్పింది నమ్మిందో లేక నమ్మనట్టనే చేసిందోగాని తనంత తానే సాగరానికి వుత్తరం రాయించింది - పురోహితుడిచేత 'జగన్నాధం గారికి కాంతాన్నిచ్చే వుద్దేశం వుంది. ఎంతైనా కన్నవాళ్ళ కన్ను కప్పి చేయడం ముందుకు వెళ్ళడం తప్పు గాబట్టి తెలియజేస్తున్నామనీ-యీ విషయాలన్నీ మీ నాన్నగారితో మాకు రంకరం మాట్లాడాడనీ' అందులో సారాంశం.

సాగరం గడ్డుమీద నన్నాపి - విషయాలేం కదపగుండా బాధపడుతూ అన్నాడు.

"అమ్మపోయి మూణ్ణెళ్ళయిందేమో.... నాన్నగారి పెళ్ళి మాటలు యేమిటి చెప్పు.."

"అంటే యేం జరిగింది" అన్నాను.

"నీకు తెలియదా శంకరం. ఆయనకు భార్యపోయినా వొకవేళ వెనకే ఆస్తీ లేక పోయినా బిడ్డలం మేం యెప్పుడూ వుంటాం. ఇవాళ ఆయన ఆస్తిచూసి ఆయన మెడకో ఆడపిల్లని కట్టాలను కోవడం"

నేనేం మాట్లాడలేదు.... వాడే తిరిగి అన్నాడు.

"నీకు మా యింటి పరిస్థితులు తెలుసు. ఇంకా చిన్నవాళ్ళున్నారు. వాళ్ళకి సవతి తల్లి వస్తే, అమ్మని మర్చిపోలేక వాళ్ళూ, వాళ్ళని మర్చిపోయి దూరమవుతున్న నాన్నగారినీ...."

"సవతి తల్లి అంటే చెడ్డ తల్లే అనెందుకనుకోవాలి ?"

"మీ అత్తయ్యగారి బంధువు గాబట్టి - నువ్వు కుదిర్చావు కనుకా అనుకోవడమేమోలే."

"నేనా.... అంటే...."

"ఇది నువ్వు ఆడుతున్న నాటకం కాదూ ?"

"ఏం తెలియదు. తెలిసినా, నాకుగా నేను...."

"డబ్బుకోసం కాకపోతే, ఆ అమ్మాయి బ్రతుకెందుకు బండలు చేసారు మీరంతా కలిసి. నీ స్వంత చెల్లెలయితే చేస్తావా ? పైగా నీకు కాబట్టి చెబుతున్నాను. మా నాన్నగారి ఆరోగ్యంకూడా అంతంతమాత్రంగానే వుంది."

నే చెప్పేది విన్పించుకోకుండానే సాగరం వెళ్ళిపోయాడు. వాడి అమాయకత్వానికి జాలేసింది. 'నీ స్వంత చెల్లెలయితే చేస్తావా'. అనే సవాల్‌కు జవాబు లేదు. రెండో పెళ్ళివాణ్ణి కట్టుకున్న ఆడపిల్లలకి తమ్ముళ్ళూ, తండ్రులూ వుండరనా సాగరం వుద్దేశం? నవ్వొచ్చింది. ఇంటికి వెళ్ళేసరికి పాపాయి అమ్మతో మాట్లాడుతోంది.

"అదిగో వాడే వచ్చాడమ్మా !" అంది అమ్మ నన్ను చూసి.

"చూశావా శంకరం ! నాన్నగారు మమ్మల్నందర్నీ నట్టేట్లో ముంచుతున్నారు."నేనేం మాట్లాడకపోవడం చూసి తిరిగి "యీ వయసులో మళ్ళీ పెళ్ళి చేసుకుంటార్ట. ఇదంతా మా దురదృష్టం."

నాకు కోపం ఆగిందికాదు. ప్రపంచంలో జరక్కూడని చెడు జరుగుతోన్నట్టు చదువుకున్న పాపాయి కూడా మథనపడ్డం నాకు అసహ్యం పుట్టించింది.

"ఆయన రోజులుకూడా వెళ్ళాలిగా మరి"

"మే మంతా లేమా"....

"మీరందరూ వుండొచ్చు. తన కేం కావాలో, అక్కరలేదో తెల్సుకోకుండా మనిషి మనిషన్నవాడు యే నిర్ణయానికీ రాడు. మీరంతా యెంత కడుపున పుట్టిన వాళ్ళయినా, భార్య పాటి చెయ్యరుగా."

"నీకేం తెలుసు. ఆయన మారిపోయారు." పాపాయి యేడుపు మొదలుపెట్టింది.

ఆ వృ మే. మనుష్యులం, మారిపో కేం చేస్తాం. మారిపోతాం. మారి యి తీరాలి మరి. అంతకు మించి దారిలేదు కానీ మనం మారిపోతూనే. ఎదుటివాడు మారకుండా రాయిలా నిశ్చలంగా వుండాలని మథన పడి పోతాం. అప్పుడే జీవితంలో ల్లు అపో హలూ, అనర్థాలూ మొదలవుత యి.

* * *

లోకంలో రకరకాల మనుష లుంటారు. వాళ్ళందరి నడతకీ నేను బాధ్యత సుకోలేను. అందరూ వొకే తీరున సత్య ంధ తను కాపాడేస్తారని నా కెప్పుడూ న మ్మకంలేదు. కాంతం పెళ్ళిగురించి నేను ాగరానికి, పాపాయికి శత్రువు నయ్యానని బాధరూడా వాలోంచి పోయింది. అత్తయ్య నన్నడ్డం పెట్టుకుని కార్య రంగంలోకి ిగినందుకు కూడా నాకిప్పుడు చింతలేదు. క న్నవాళ్ళుగా సాగరం, పాపాయీ, తండ్రి సు న్నికూడా లెక్క చెయ్యకుండా ఆయని - భార్యా వియోగంలోనే కుమిలిపొమ్మని ూ పెడు తుంటే. కనకుండా దయా ధర్మ ా పెంచు తున్న ఏకాకి కాంతంమీద, ఒ క్కసారిగా అత్తయ్యకు అప్యాయత పుట్టుక రా ాలని ఎవరైనా యెలా అనగల్రు ? ఇలా, నా ఆలోచనలు అల్లుకోవడంతో అ య్యమీద కోపం తగడం మాటెలావున్నా కా తం మీద అభిమానంతోనే బయలు దేరాను


నేను వెళ్ళేటప్పటికి అత్తయ్య యెదు రొచ్చింది. గుమ్మంలోనే డబడా వాగెయ్యడం మొదలు పెట్టింది.

"ఒరేయ్ శంకరం. దాన్ని శ జాతకం రా. పెళ్ళాడేవాడు కూడా వెనక్కి పోతాడు. లేకపోతే ఆ జగన్నాధం దీన్ని ొప్పుకో లేదంటే - దీని జాతకం చూడు.'

"ఊరుకో అత్తయ్యా. ఆ మ్మాయి బాధపడుతుంది. అసలేం జరిగింది "

"ఏం జరిగిందా ? నేనే పె ళ్ళ అది గావు" అంటూ మొదలుపెట్టింది.

మొదట కాంతాన్ని పెళ్ళిచేసు ంమకు జగన్నాధంగారు విముఖత చూపి చలేదు. కాని అత్తయ్య పెట్టిన విషాలో పె దటిది. కాంతం పేత పెళ్ళికి ముందే కాం స్థిరాస్తి



పెట్టమందిట. ముందు ముందు గొడవలు రాకుండా ఆస్తిని వాటాలు వేసుకోమంటట.

"అయన నేమన్నారు ?"

"నా పిండాకూడన్నాడు. ఒసేవ్ శని మొహం. శంకరంవచ్చాడు. కాఫీ తగులడు. ఒరేయ్ దానికి రెండు చీరలు కొని తగలెయ్యరా. చూశావా నేనేదో తిండి పెట్టనట్టు. ఊ అనదు. ఆ అనదు. వసున్నారా"

కాంతందీ శనిమొహమా. అంత అదృష్ట హీనురాలా! నాలుగు గోడలమధ్య హృదయ విదారకంగా నలిగిపోతున్న ఆ అమ్మాయి నా చెల్లెలయివుండి. నన్ను చూడగానే అన్నయ్యా అంటూ నా గుండెల్లో తలదాచుకుంటే - ఆ అమ్మాయిలో సంవత్సరాలుగా బయటకు రాకుండా మగ్గిపోతున్న దుఃఖాన్ని చిదిమి పారవేయగలిగితే, అంతటి అదృష్ట వంతుణ్ణయితే యెంత బావుండేది. కానీ కాంతం నాకేమీ కాదు నాతో మాట్లాడటానికీ నా ముందుకు రావడానికీ భయపడుతుంది.

కాంతం పుట్టుక, పెంపుదల, బ్రతుకుతున్న యీ బ్రతుకూ, భగవంతుడు చూస్తూవుంటే - తన చేతకి తనే వెగటుపడి, కొన్ని నిమిషాలు సృష్టిని ఆపి కన్నీరు కార్చాల్సివుంది. భగవంతుడి కళ్ళల్లో కన్నీరు ఉబుకుతుందా ? అసలాయన గుండె ద్రవించడం యెప్పుడైనా జరిగిందా !

* * *

"నే నండీ శంకరాన్ని"

"రా కూర్చో"

"ఎవరూ" అంటూ సుగుణమ్మగారి తల్లి వచ్చింది.

జగన్నాధంగారే అన్నారు. "మన శంకరం" 'ఊహూ' అంటూ ఆవిడ ఏమీ రేం మాట్లాడకుండా లోపలకు వెళ్ళిపోయింది.

"నేను మిమ్మల్ని బాధపెట్టి వుంటాను. నామిద కోపంవచ్చిందా మీకూను ?"

మీకూను !!...."

"యెందుకు"

"నాకు తెలియకుండానే సాగ దానికీ, పాపాయికీ శత్రువునయ్యాను"

ఆయన నవ్వాడు. వయసు కనిపించింది ఆ నవ్వులో,

"మొదట మనకు మనమే శత్రువులం అవుతాం. ఆ తరువాతే యెదటి వాళ్ళకి శత్రువులుగా మారతాం"

"అంటే"

"నీ వుద్దేశాలు నీకు మంచివని తోచనప్పుడూ, నమ్మకం లేనప్పుడే నీలో నీకో శత్రువు పుడతాడు. దాంతో కుళ్ళిపోతూ వీధిలో వాళ్ళని శత్రువులుగా చేసుకుంటావు...."

"మరేం లేదు చేసుకోనంటే వొక్కమాట".. ఎలా మొదలుపెట్టానో నాకే తెలియలేదు. అయినా చెప్పాను.

"సుగుణ పోయినప్పుడు ఆ తరువాత కూడా నాకు మళ్ళీ పెళ్ళిచేసుకోవా లనిపించలేదు. కానీ యిప్పుడాశ ఆలోచిస్తే చేసుకోవడమే మంచిదనిపిస్తోంది.."

జగన్నాధంగారితో చెప్పాల్సిన నాలుగు మాటలూ చెప్పి గబగబా బయటకు వచ్చేశాను. నాకు కావాల్సింది ఆయన జవాబుకాదు. నా గుండె బరువు దిగాలి. ఆయన్ని శాసించగల వొప్పించగల నేర్పు నాలో వుందో లేవో తెలియదు. ఆయనకుమాత్రం నా తెలివి తేటలకు మించిన తెలివి, నేనే వుప్పొంగిపోయే నాలోని మంచితనాన్ని సవాల్ చెయ్యగల విశాల భావాలూ వున్నాయని తెలుసు. జగన్నాధం బాబయ్యగారి లాంటి వాళ్ళను అర్థించడం తరకే గాని ప్రశ్నించడానికి హక్కులేదు. ముందుకు నడిపించమని వేడుకోవచ్చునని దానికి మార్గం చెప్పనక్కరలేదు.

కానీ యింత నిదానంగా ఆలోచించుకుని కూడా ఆవేశం చంపుకోలేక కాంతం గురించి చెప్పకుండా వుండలేకపోయాను.

"బాబయ్యగారూ - కాంతం లోకాన్ని చూడలేదు. అలాగే కాంతాన్నికూడా లోకం చూడలేదు. ఆ అమ్మాయికి నవ్వడం నేర్పే మనుష్యులక్కరలేదు. నవ్వే మనుష్యుల మధ్య జీవితం దొరికితే చాలు. తన ఆనందం గురించి ఆ అమ్మాయి కింకా ధ్యాస వుందని నే ననుకోను. కానీ ఆనందం అనుభవించే మనుష్యుల మధ్య వుంటే అదే పదివేలు. నిజం జగన్నాథంగారూ - మాట్లాడితే ఎవ రేమంటారోనని ఆ అమ్మాయి పెదవి విప్పి యెరగదు. ఆ స్వరంలో సంగీతాలు పలకాలి. కాంతం నిర్భయంగా మాట్లాడిన రోజు - ఆ శుభ ఘడియలు చూడాలని వుందినాకు. మీరేం చేసినా...."

నేను విశాఖపట్టణం వచ్చేశాను. కాంతంతో పెళ్ళికి జగన్నాధంగారు ఒప్పుకున్నారా? ఒప్పుకున్న తర్వాత అత్తయ్య వెనక్కి ముందుకి లాగకుండా పెళ్ళి జరిగిస్తుందా? పెళ్ళి తర్వాత కూడా కాంతాన్ని వెంబడించి యాగీ చేస్తుందేమో ! ఇవే ఆలోచనల మధ్య కొట్టు మిట్టాడుతూ వుండిపోయాను. పెళ్ళయినట్టు వార్త తెలుస్తుందేమోనని యెన్నో ప్రయత్నాలు చేశాను. అత్తయ్య దగ్గరనుంచి వుత్తరం కోసం యెదురుచూశాను, అదీ రాలేదు, నాకున్నది ఒకటే దారి - అది సాగరాన్ని వెళ్ళి అడగడమే. నేను కనిపిస్తే వాడు మండిపడతాడు. ఆ అగ్నికి ఆజ్యం పోస్తుంది- పాపాయి. అయినా వెళ్ళాను. సాగరం యింట్లో లేడు. నేను వచ్చానని తెలిసి పాపాయి వచ్చింది వాకిట్లోకి. నన్ను చూసీ చూడకుండానే అనేసింది.

"ఇంకా నీకు తెలియలేదేమో శంకరం పాపం.... మా నాన్నగారికి తిరుపతిలో పెళ్ళయిపోయిందిట. మేం యేడ్చిపోతామని మా కందరికీ తలో రెండెకరాలూ రాసిపారేశాడు, ఇంక మీ కాంతానికి నువ్వు ఇంకో రెండో పెళ్ళివాణ్ణి వెదుక్కోవచ్చు."

. "ఎవర్ని చేసుగుంటా!"

"ఎవరో పెద్దమ్మని .... ఎవరైతే మాకేం"

ఇంటికి వచ్చేస్తుంటే నాకెదురుగా రిక్షాలో కూర్చుని కాంతం వెడుతూ కనిపించింది. అవునాకాదా అని తిరిగి చూసేసరికి రిక్షా వెళ్ళిపోయింది. పక్కన యెవరోమరో అమ్మాయివుంది. అసలు నేను చూసింది కాంతాన్నేనా ?? పొరబడ్డానా ?? అత్తయ్యగాని - జగన్నాధంగారు. కాంతాన్నికాదంటే కోపంచేత వీధిలోకి నెట్టేసిందా.... అంతా కలలా తోస్తోంది నాకు.

ఇంటికి వెళ్ళేసరికి గుమ్మంలో అమ్మ యెదురొచ్చింది....

"ఇప్పుడే జగన్నాధంగారొచ్చారు. చిన్నడిగారు కూడా"

"అమ్మా....ఆయన పెళ్ళి చేసుకున్నారట. నిజమేనా? యెవర్నిట?"

"బయటకు వెడుతూ నీకిమ్మని యీ వుత్తరం యిచ్చారు. నేనేం అడగలేదు" అంది.

"శంకరం—

బాధ్యత అనేది చాలా భయంకరమైంది.

నా విషయంలో యిది చాలా స్పష్టమై రుజువయింది. సుగుణ పోవడంతో పిల్లల మంచి చెడుల్ని నేను పట్టించుకోననీ, మళ్ళీ పెళ్ళి చేసుకుంటాననీ వాళ్ళు అనుమానపడ్డం మొదలుపెట్టారు. రెండుపూటలా నా కడుపు నింపడానికి తప్ప - మరో అవసరంతో నాకు పెద్దగా అవసరంలేదు. అయినా భార్యపోయిన మగవాడికి రెండో పెళ్ళి జరిగేటట్టు చూస్తారు చాలామంది. ఎదిగిన ఆడపిల్లలున్న - ఆ మాత్రం సంపాదనకూడాలేని తల్లిదండ్రులకి, నాలాంటి వాళ్ళు లేని ఆశలు కల్పిస్తారు. ఏదో విధంగా కన్నెచెర తప్పించవచ్చని ఆలోచన చేస్తారు. నాకు సంబంధాలు వస్తున్నాయని తెలిసి నా పిల్లలే నాకు మరింత దూరం అయిపోయారు. ఆఖరికి ఆ దూరం అనేది యెంత భయంకరంగా పరిణమించిందంటే, నేను అనారోగ్యంతో బాధపడుతున్నానని ప్రచారంచెయ్యడంవరకూవచ్చింది. దానికీ నేను బాధపడలేదు. నా మీద వాళ్ళకెంత అభిమానం హుస్కా వున్నాయేమో"..

నేనింక చదవలేక పోయాను. వెర్రి ఆవేశం వచ్చింది. అలా ఆ ఉత్తరాన్ని చూస్తూ వుండిపోయాను.

జగన్నాధం బాబయ్య నలభై యేళ్ళ వయసుకి పట్టం గట్టే మంచి పని చేశాడు. మా ఆలోచనలకు అతీతంగా ప్రవర్తించాడు. తెలిసోకే కాంతాన్ని వంటిగా తీసుకు వెళ్ళి తిరుపతిలో పెళ్ళి చేసుకుంటాననీ, బంధువులెవరూ రానక్కరలేదనీ. అందుకు అత్తయ్యని కూడా ఒప్పించి, ఆ తరువాత తిరుపతిలో దేవుని సన్నిధానం ముందు వారంరోజులు కాంతాన్ని నయాన్నీ, భయాన్నీ వొప్పించి తాళిగట్టి ఆలిని చేసుకోకుండా- ఆ పైనే యూనివర్సిటీలో చదువుతున్న అన్నగారి కొడుక్కిచ్చి పెళ్ళి చేసి, దంపతులిద్దర్నీ వెంటబెట్టుకుని విశాఖపట్టణం వచ్చి తాయిన వాళ్ళందరి చూపించే సాహసంచెయ్యగల్గా?

నాకు నమ్మకం కలగలేదు. అసలు. ఎందుకు జరుగుతుంది. జరగకూడదిని జరుగుతూ వుంటే ఆపే శక్తి లేక, కళ్ళప్పగించి చూడ్డానికి అలవాటు పడిపోయిన వాళ్ళకి - "ఇలా జరిగితే బావుంటుందనీ, జరిగితీరాలని" పట్టుబట్టడం తెలియని మనకి హఠాత్తుగా నిజం అయిన బంగారు కల కూడా అబద్ధంగా కన్పిస్తుంది. సవాలక్ష ఘోరాలు నిత్య సత్యాలుగా చెలామణీ అయితే భరిస్తాంగాని, సంఘర్షణ ద్వారా పుట్టే కాంతిని ఎంత గొప్పదయినా ఆదరించలేం. ఐనా జగన్నాధంగారు యే పని చేయడానికైనా ఖలేజా వున్న మనిషి. అందుకే పైకి అంటున్నాను.

"జగన్నాధంగారూ, మీరు మనుష్యులు కారు. మహానుభావులు. కాదు - మహాభావుకులు. లేకపోతే ఇలాంటి పని చెయ్యడం సాధ్యంకాదు, మీ కున్న చొరవా, మీరు ప్రదర్శించిన యీ మంచితనం యే విద్యాలయంలో నేర్చుకున్నారో చెప్పండి. మంచి కోసం, మానవత్వం కోసం తహతహలాడిపోతున్న మాకు ఆ రహస్యం చెప్పి పుణ్యం కట్టుకోండి. మేం, మీ అంతటివాళ్ళం కావాలని ఆశీర్వదించండి. చాలు— అదే పదివేలు."

★★★

## దీపావళినాడు

[గౌతమీ కోకిల శ్రీ వేదుల సత్య నారాయణ శాస్త్రి గారి "దీపావళి" సంపుటినుంచి]

కాటుకొన్న యమాన చీకటులనడుమ
నేనొకండనె యీ శూన్య నిలయమందు
అదురు వడిపోయి, మరణ వాద్యమ్ము లట్లు
గుండియలు కొట్టుకొన నేడ్చుకొనుచు నుంటి

ఇంతిగ దహించుకొనిపోవు నీ యెడంద
బాష్పములు జారిపడి చల్లబడునొ యనుచు
మూసికొని పోయె నా నేత్రములు తమంత
రాత్రియే యింక బహిరంతరముల నాకు.

లోన జ్వలియించు చున్న మహానలమున
కొక స్ఫులింగమె కాద యీ యుత్సవాగ్ని
శైశవమ్మాది ప్రేమ శ్మశాన మైన
జీవి కొకనాటి కేటి దీపావళి యిక.

విస్మృతోదంతముల శూన్య వీథులందు
నా వలెనె మౌనముగ వెళ్ళిపోవుచున్న
యో నిశీథిని ! నీ వినీలోదరమున
దొరకె నీ దురదృష్టవంతునకు జోటు.

దినములు పరస్పర ప్రతిధ్వనులు గాగ
నిరువదై దేండ్ల నా బ్రదు కిట్టె గడచె
ఈ రహో దుఃఖ వీథులందే నెరుంగ
సఖుల యడుగుల జాడ లీ సరికిగూడ.

ఎడతెరిపిలేని కన్నీటి జడులదడిసి
పంకిలమ్మైన జీవన ప్రాంగణమున
శాంతిదేవత చరణ లాక్షారసారు
ణాంక లవలేశముల వెతుకాడుకొందు.

గొంతు విప్పక లోలోన గుమిలి కుమిలి
యెంత యేడ్చిన బగిలి పోదీ యెడంద
ఆకొనిన యాశ లెప్పటి కప్పుడెవియొ
కలయ ద్రిప్పును స్వప్న సాగర తటాల

మ్రొక్కిన కాలందిగాలితో ద్రొక్కివేయు
నీ కఠిన లోకమెల్ల బహిష్కృతమ్మ
రందు, చిమ్మటలార ! ఈ రాత్రి వేళ
నా వలెనె పాడుకొను మీరె నాకు సఖులు.